# "పరిష్కారం"

— కె. వి. ఆర్. శర్మ

అడుగో పోతున్నాడు: చూడండి అతడే అంటూ శారద ప్రసాదును చూపింది స్నేహితులకు.

మిష్టర్ ఒకసారిలా వస్తారా? మీతో మాట్లాడాలి ముందుగా ధైర్యం చేసి ప్రసాదుతో మాట్లాడింది కల్యాణి.

ఏం! అలా తెల్ల మొహం వేసుకొని చూస్తావేం? మేం చెప్పింది వినపడలేదా అంటూ సావిత్రి రెట్టించి అడిగింది.

ఈ సారి ప్రసాదు కొంచెము కంగారు పడ్డాడు ఏం మాట్లాడాలో తోచటం లేదు.

పాపం మరీ అతనిని హడలగొట్టకే సావిత్రి! నీ మాటలకు నోట మాట రాక ఎలా నిలుచున్నాడో చూడు. ఆ ఫోజు చూసయినా జాలి కలగటము లేదటే నీకు వ్యంగ్యంగా అన్న ఇందిర మాటలకు ప్రసాదుకు రోషం వొచ్చింది.

రండి యిదే మా ఇల్లు. మేడ మీదకు వెళ్ళి మాట్లాడుకుందాము. ఇంటిలో కూడ ఎవరూ లేరు. సమస్యలు వీధుల్లో పరిష్కారం కావు ప్రశాంత వాతావరణంలోనే మన ప్రశ్నలకు సమాధానం దొరుకుతుంది అంటూ ఇందిరా గాంధి డైలాగు విసిరాడు ప్రసాదు.

ప్రసాదు ఇంట్లోకి వెళ్ళదామా? వద్దా అని ప్రశ్నార్థకంగా చెలుల వైపుకి తిరిగింది శారద. ఏం ఫరవా లేదు మేం వున్నాం కదా అంటూ అభయ ప్రధానం చేసింది కల్యాణి

శారద, ఇందిర, కల్యాణి, సావిత్రి ప్రసాదును అనుసరిస్తూ వెళ్ళారు. మేడ మీదకు వెళ్ళి కిటికీ తలుపులు తెరచి ఇలా వచ్చి కుర్చీలో కూచోండి సిస్టర్స్ అంటూ ఫాన్ ఆన్ చేసి ఇప్పుడే వస్తానంటూ క్రిందకు వెళ్ళాడు ప్రసాదు:

మరు నిముషంలోనే మళ్ళీ ప్రత్యక్షమయ్యాడు;

ఇంత చల్లగా గాలి వీస్తుంటే అనవసరంగా ఫాన్ ఎందుకు? ఇందిర మొదటి ప్రశ్న.

ఫరవాలేదు సిస్టర్, ఇప్పుడు మీ అందరి హృదయాల్లో ప్రజ్వరిల్లుతున్న అగ్ని ఖాండాన్ని ఈ ఫాన్ గాలితో చల్లబడిన తర్వాత తీరిగ్గా మాట్లాడుకుందాము. ఏమంటారు? అందరివైపు ప్రశ్నార్థకంగా చూసాడు ప్రసాదు.

మీ అందరి హృదయాల్లోనూ అని అంటున్నావు అంటే నీకు హృదయమనేది లేదనా అర్థం అంటూ సూటిగా ప్రశ్నించింది సావిత్రి.

పొరపడుతున్నారు; మానవుడన్న ప్రతి వానికి హృదయమనేది వుంటుంది అలాగే నాకూ వుంది

అయితే మమ్మల్ని అలా అనటానికి గల కారణం మళ్ళీ ఇందిర ప్రశ్న

అవును వున్నమాటే అన్నాను. ఇపుడు మీ అందరి హృదయాలలో పెనుతుఫాను చెలరేగుతూంది. కాని నా హృదయంలో మాత్రం ఏ తుఫానూ లేకుండా నిర్మలంగా వుంది. ఇందిర ప్రశ్నకు తొణకకుండా సమాధానమిచ్చాడు ప్రసాదు

సిగ్గిడిస్తే రాజకూడు శ్రీరంగం పోతే బోడతల అని వూరకే అన్నారా పెద్దలు. అన్నిటికి తెగించిన వాడికి ఎందుకుండదు నిర్మలంగా? అని ఒక్కసారిగా వున్న కోపమంతా వెళ్ళగక్కింది శారద:

శారదా! ఇపుడు నీవేమన్నా నేను బాధపడను: కాని అసలు విషయం తెలిసిన తరువాత ఇంతకు వెయ్యింతలు బాధపడవలసి వస్తుంది అని అంటూ వుండగా సర్వరు వచ్చి స్వీట్, హాట్ అందర ముందు వుంచి వెళ్ళాడు.

చేసిన తప్పువనిని కప్పి పుచ్చుకోవటానికి ఇవి మాకు లంచంగా ఇస్తున్నావా ప్రసాద్ కొంటెగా ప్రశ్నించింది కల్యాణి.

లేదు మీరందరూ అసలు నిజం తెలుసుకోకుండా నన్ను అనుమానిస్తున్నారు దయచేసి ముందు టిఫిన్ తీసుకోండి. తరువాత మాట్లాడుకుందాము. అన్న ప్రసాదు రిక్వెస్టును ఎవ్వరూ త్రోసిపుచ్చకుండా పది నిముషాలలో పూర్తి చేశారు.

నీ దగ్గర యేదో మంత్రమహిమ వున్నట్లుంది. మేము వచ్చి అరగంట కావస్తుంది. అసలు విషయాన్ని ఇంత వరకు బయట పెట్టలేదు కావు అన్నది సావిత్రి.

[తరువాయి 14వ పుటలో]

# "పరిష్కారం"

[11వ పుట నుండి]

పోనీ అసలు విషయం ఇప్పుడు చెప్పండి.

నీకు చెల్లెళ్ళు వున్నారనుకొంటాను ప్రసాద్ కళ్ళలోకి సూటిగా చూస్తూ ప్రశ్నించింది కల్యాణి

అంత అదృష్టానికి నోచుకోలేదు; ప్రస్తుతం నేనొక్కడినే మా తల్లిదండ్రులకు

అందుకోసమె యిలా తయారయ్యావు శారద ఉక్రోషంగా అన్నది

నువ్వూరుకో శారదా! అడగవలసినవన్నీ మేము అడుగుతాము ప్రసాద్ నువ్వు చదువుచున్న చదువు ఇందుకోసమేనా? చదువుకున్న వాళ్ళు చెయ్యవలసిన పను లేనా యివి? ఈసారి ఇందిర పెద్దమనిషి తరహాగా ప్రశ్నించింది

ఏ విషయం గురించి మీరంటున్నారో! దయచేసి అర్థం అయ్యేటట్లు చెప్పండి.

ఎందు కర్థమవుతుంది ఆడపిల్లలను వెంబడించటం, వుత్తరాలు వ్రాయటము చేతనవుతుంది కదూ!

నేనా......... నేను ఆడపిల్లలను వెంబడిస్తున్నానా? ఆశ్చర్యంగా అన్నాడు ప్రసాదు.

అవును నీవు శారదను రోజూ వెంబడించటం లేదా? ఆదే నీచెల్లెల్ని అలా చేస్తే నీ హృదయం ఎలా బాధ పడుతుందో అవతల వాండ్లకు కూడా అంత బాధ కలుగుతుందని తెలియదా?

బిగ్గరగా నవ్వాడు ప్రసాదు, ఈ విషయంలో శారదకు నా అభిప్రాయం వుత్తరం ద్వారా తెలిపాను కావలసి వస్తే శారదనే అడగండి

చూశారా! వుత్తరం ద్వారా తెలియజేశానని ఎంత ధైర్యంగా చెపుతున్నాడో! ఇపుడయినా అతని ప్రవర్తన అర్థ మయిందను కుంటాను అన్నది శారద.

మిష్టర్ ప్రసాద్! పలానా వాడు నాకీ విధంగా వుత్తరం వ్రాశాడు అని బజారున పడి బహిర్గతంగా పది మందితోను చెప్పే స్థితికి పవిత్రమైన భారతావనిలో పుట్టిన ఏ స్త్రీ కూడా అలా చేయుటకు ముందుకు రాదని తెలుసుకో! నువ్వూహించినంత నీచపు స్థితికి భారత మహిళలు దిగజారిపోలేదు

ఆగండి! మీరు తొందరపడి నాపై ఒక నిర్ణయానికి రావొద్దని కోరుతున్నాను.

అయితే నీవు చేసినపని మంచిదంటావు అంతేనా ఇందిర ప్రశ్న

మీతో వాదించగల శక్తి ఇప్పుడు నాలో లేదు ప్రసాదు సిన్సియోయంగా అన్నాడు ప్రసాదు

అయితే నువ్వుచేసిన పనికి శారదను క్షమాపణ వేడవలసి వుంటుంది.

అంతలోనే ప్రసాద్‌కు మెరుపులాంటి ఆలోచన తట్టింది. నేను వ్రాసిన వుత్తరం తెచ్చావా శారదా?

తీసుక రావలసిన అగత్యం నాకు లేదు శారద పెంకి సమాధానం

అయినా ఇప్పుడా వుత్తరంతో ఏం పని?

మీ స్నేహితులకు చూపించటానికి, నా వ్యక్తిత్వము మీద ఉన్న దురభిప్రాయాన్ని తొలగించుకోవడానికి శారదా,

క్షమించు ఇప్పుడా వుత్తరం లేదు ఎపుడో చించి పారేశాను.

ఒక నవ్వు నవ్వాడు ప్రసాదు.

ఎందుకో ఆ నవ్వు వింతధోరణిలో అన్నది కల్యాణి

మీ స్నేహితురాలు వేసిన ఎత్తుగడ చూస్తుంటే నాకు నవ్వు వస్తోంది

మీ ముందరే నన్నిలా అవమానిస్తుంటే అలా చూస్తూ వూరుకుంటారేమిటి అన్నది శారద కోపంగా.

నీ ప్రవర్తన మాకేం నచ్చటం లేదు ప్రసాదు.

ఆగండి, అని శారద వైపు తిరిగి శారదా! ఇటువంటి పరిస్థితి కలుగుతుందని తెలిస్తే ముందే జాగ్రత్త పడేవాడిని. అయినా ఇప్పటికి మించిపోయింది లేదు, అంటూ అలమరులోంచి ఒక నోట్ బుక్ తీసుకొని శారదకు ఉత్తరం వ్రాసే ముందు చిత్తుగా ఇందులో వ్రాశాను. దానినే కాపీచేసి శారదకు వ్రాశాను ఇదిగో చదవండి అంతా మీకే అర్థమవుతుంది అంటూ పుస్తకాన్ని ఇందిరకు అందించాడు ప్రసాదు,

ఇందిర వుత్తరం చదవటం ప్రారంభించింది.

ప్రియమైన చెల్లీ,

చెల్లీ అని వ్రాసినందుకు ఆశ్చర్యపోతున్నావా శారదా? నాహృదయం విప్పి నాలో వున్న కోర్కెను నీకు చెప్పాలని ఎన్నోసార్లు ప్రయత్నించాను కాని, ధైర్యం చాలింది కాదు అందుకే సాహసించి వుత్తరం వ్రాస్తున్నాను, నాకు ఒక చెల్లెలు వుండేది.

[తరువాయి 21వ పేజీలో]

# పౌర్ణమి

[19వ పుట నుండి]

"అదే అడక్కు జయ...ఆపీడ కలలన్నీ గుర్తుకి తెచ్చుకుంటే ప్రయోజనం లేదు. మరింత పిచ్చి దాన్నయి పోతానేమో..." ఇక అక్కడ కుర్చోలేక నిష్క్రమించ పోయింది. కాని—జయ రాధ చేయి పట్టుకొని కుర్చోబెడుతూ, చెప్ప లేవా! నేబాధలో భాగం పంచుకునే అర్హత లేదంటావా! ఇన్ని రోజుల మన స్నేహానికి విలువ లేదంటావా చాలా సేపటి వరకూ మౌనం వహించి ది రాధ, జయ ఆమెకన్నీటిని మృదువుగా తుడిచింది తన పైటతో.

రాధ ఏడవకు రాధా...... ప్లీజ్ నా మాటవిను. ఈరోజు సంతోషంగా గడపాల్సిన రోజు

జయ... అని పిలుస్తున్న రాధ గొంతు ఆవేదనతో నిండుకొని నూతిలోంచి వచ్చినట్లు స్వరం

ఈ రోజు సంతోషంగా గడపాల్సిన రోజే కాని...కాని...నా కు నా సర్వస్వం కోల్పోయిన రోజు జయ

రాధకు గతం సినిమా రీళ్ళలా స్మృతిలో మెదిలింది

రోజు 7గం|| అయిన నిద్ర నుండి లేవని అన్నయ్య ఆరోజు నా కన్న ముందుగానే లేచాడు.— రాధా! రాధా! త్వరగా లేమ్మా ముఖం కడుక్కొనిరా! నీ కోసం స్ట్రాంగ్ కాఫీ చేశానంటూ లేపాడు ఆరోజు అన్నయ్య ముఖంలో ఏదో ఉత్సాహం తొంగి చుస్తున్నట్లనిపించింది ముఖం కడుక్కుని వంటింట్లోకి వెళ్ళిన నన్ను చూస్తునే... రా! రా! అంటూ పీటవాల్చి కుర్చోమంటూ కాఫీ గ్లాసు చేతికందించాడు. అలా మర్యాద చేస్తున్న అన్నయ్యను చూడగానే నవ్వొచింది కాదు పకపకా నవ్వుతున్న నన్ను చూసి, ఎందుకు నవ్వుతున్నానో అర్థం కాక కాఫీ బాగులేదని నవ్వుతున్నానేమో అనుమానంతోనావైపుచూస్తూ.... నీకోసం కష్టపడి స్ట్రాంగ్ చేశాను. నీకేమో నచ్చలేదంటూ మూతి సున్నలా చుట్టావు

అది కాదన్నయ్యా...కాఫీ కేంగాని బ్రహ్మాండంగా ఉంది. అయినా స్వయంగా నీచేత్తో ఇచ్చిన కాఫీ బాగులేక పోవడమేమిటి! నీచేతితో విషమిచ్చినా అమృతంలా ఉంటుంది

మరేందుకు నవ్వుతున్నట్లు? .. ప్రశ్నార్థకంగా నా ముహంలోకి చూశాడు. ఇంట్లో ఆడదాన్ని నేనుండగా నువ్వు అలా చేసుంటే నవ్వురాక పోతే ఏమౌతుంది మరి. అన్నాను.

ఎలాగైనా ఈ రోజు కాక పోయిన మరో రోజైనా చేసుకోక తప్పదు కదమ్మా అందుకే ఇప్పట్నుంచి కాస్త అలవాటు చేసుకుంటున్నాను

అన్నయ్య మాటల్లో విషయం అపుడుగాని అర్థమయింది కాదునాకు త్వరగా నన్ను ఓఇంటి దాన్ని చేసి బాధ్యత తీర్చుకోవాలని తాపత్రయ పడుతున్నాడనుకున్నాను మామూలుగా ఏమి తెలియని దానిలా ఏమిటన్నయ్యా... నే నెక్కడికో వెళ్ళి పోయినట్లు అలా అంటున్నావేమిటి అన్నాను. అన్నయ్య ముఖంలో భావాలు గ్రహించడానికి ప్రయత్నిస్తూ.

రాధా అంటూ ఆప్యాయంగా వీపుపై చేయి వేసి ఆడపిల్ల ఎన్ని రోజులైనా పరుల సొమ్మే కదమ్మా అన్నాడు కళ్ళలోకిచూస్తూ అలా చుస్తున్నపుడు ఆ ముఖంలో ఏదో ఆవేదన తొంగి చూసింది ఏదో పోగొట్టుకున్న వాడిలా దిగులుగా ఉన్న అన్నయ్యను చూడగానే అప్రయత్నంగా కళ్ళు చెమ్మగిల్లాయి......అందుకే అన్నారేమో ఏడుపు ఆడవాళ్ళ ఆయుధ మని

రాధ ఏడుస్తున్నావా! వద్దమ్మా అంటూ కళ్ళు తుడుస్తూ, హృదయానికి హత్తుకున్నాడు. ఆ క్షణంలో తూలాంటి అన్న చెల్లెళ్ళు ఈ లోకంలో ఉండరేమో అనిపించింది కాసేపయ్యాక నీకు ఇష్టం లేనపుడు బాధ్యత తీర్చుకోవాలని బలవంతంగా మూడు ముళ్ళు వేయించే కిరాతకుణ్ణి కాదమ్మా ...నీ ఇష్ట ప్రకారమే చెన్తానంటూ వరండా లోకి వెళ్ళి కుర్చీలోచతికిల బడ్డాడు వంటింటి తలుపు నానుకొని నిలపడ్డ నాకు ఆడపిల్ల ఎన్ని రోజులైనా పరులసొమ్మే కదమ్మా. ...అన్నీ అన్నయ్య మాటలే చెవిలో ఈగల మొతలా వినిపిస్తున్నాయి. లోతుగా ఆలోచించి చూస్తే అన్నయ్య మాటలు నిజమే ననిపించాయి.

ఆడదికి తోడులేదని బ్రతుకు లేదని...ఆడదాని జీవితం అరటాకు వంటిదని...ఆ ఆకు ముల్లు మీద పడ్డా...ముల్లు ఆకుమీద పడ్డాచివరకు ఆకేచిరిగి పోతుందని...తను ఎన్నో కథల్లో చదివింది, ప్రత్యక్షంగా చూస్తూంది కూడా, ఇష్టమున్నా లేక పోయినా ఆడది పెళ్ళిచేసుకుంటేనే సంఘం గౌరవిస్తుంది వారిని,

[సశేషం]